

# అమృతాంజలి

శ్రీ ముత్తుస్వామి దీక్షితుల 'ఆనందామృతాకర్షిణి' కృతిని నేను కొత్తపేటలో, మా తాతగారింట్లో, రేడియోలో, వీణపై తొలిసారిగా విన్నాను. అమృతవర్షిణి ఆరోహణా అవరో హణా అర్థంకాక సంగీతవిద్యాదర్పణంలో చూచి, 'సునాద వినోదిని'కి దగ్గరగా ఉన్నదని గ్రహించి, 'సునాద వినోదిని' లోని చతుశ్రుతి ధైవత స్వరానికి బదులుగా పంచమ ప్రయోగ ప్రయత్నం చేశాను. శ్రుతి నిలవలేదు. ఆ రోజుల్లో (1970 - 71లో) నేను కనీ సం శ్రుతిపెట్టెకుకూడా నోచుకోలేదు. మా తాతగారింట్లో ఒక పెద్ద నుయ్యి ఉన్నది. ఆ నూతి గట్టున నిలబడి, వంగి నూతిలోకి తల వంచి, షడ్జాంతరగాంధార ప్రతి మధ్యమ కాకలీనిషాద స్వరాలు పలుకుతూ పంచమ స్వరాలు కలుపుకుంటూ ఒక గంటసేపు సాధన చేశాక 'అమృత వర్షిణి' రాగం పట్టువడింది. 'అమృతవర్షిణి' రాగాన్ని తన ప్రతి ధ్వనులతో నాకు నేర్పిన సంగీతగురువైన ఆ నూతిచుట్టూ ఇప్పటికీ కొత్తపేట వెళ్లినప్పుడ ల్లా 'నమఃశ్రవాయచప్రతిశ్రవాయచ'అంటూప్రదక్షిణ నమస్కారాలర్పిస్తూంటాను.మాశ్రీమ తి అరుణ యశోద వీణపై సహకరించగా ప్రప్రథమంగా అమృతవర్షిణి రాగంతో మా సాధన ఆరంభమైంది. మా ఒక్కగానొక్క అమ్మాయి పేరు అమృతవర్షిణి. ఈ సంకీర్తనల వ్యాఖ్యాన గ్రంధానికి నేను పెట్టిన 'అన్నమాచార్యుల అమృతవర్షిణి' డా॥ శివప్రసాద్, శ్రీ శాండిల్యలకు ఎంత నచ్చిందంటే గిఫ్ట్‌బాక్స్ లోని ఆడియో క్యాసెట్లకు ఆ పేరే నిర్ణయిం చారు. 'అన్నమాచార్యుల అమృతవర్షిణి' పేరులోని భావం వివరించగా, ఆ భావాన్ని అద్దం పట్టినట్లుగా చిత్రించిన ప్రముఖ చిత్రకారుడు శ్రీ గంగాధర్ ప్రతిభ ముఖపత్రంలో 'ముద్దుగారు'తున్నది. ఇహపరాలకు అమృతవర్షిణి ఒక వారధి. శ్రీమద్భగవద్గీతకు అమృత వర్షిణీవ్యాఖ్య ఉన్నది. అన్నమాచార్యుల ఆంధ్రవేదగీతకు ఇది అమృతవర్షిణీవ్యాఖ్యగా అమ

ర్థాలన్న నా ప్రయత్నసాఫల్య వైఫల్యాలు రసజ్ఞులు ' అమలోదాత్తమనీష'లు నిర్ణయించవలసినదే.

అన్నమాచార్యుల కీర్తనలతో  నన్ను అత్యంతప్రభావితుణ్ణి చేసినది డా॥ బాలమురళీకృష్ణ. ఆయన పాడిన హెచ్ఎమ్వీ ఎల్పీ అన్నమాచార్య సంకీర్తనల తొలి ఎల్పీ రికార్డ్. తొల్లి కలవే యివియు సంకీర్తన (82పీ) ఆ ఎల్పీకి వన్నె తెచ్చింది. ఈ సంకీర్తనలకు నేను చేసిన స్వరనిర్దేశంలో డా॥ బాలమురళీకృష్ణ ప్రభావం ప్రత్యక్షంగా కనబడుతూనే ఉన్నది. చంద్రికా హిందోళ - వీణాధరి - మోహనరవళి రాగాలలో ప్రత్యేకంగా, సంగీతపరమైన ప్రేరణ అంతా డా॥ బాలమురళి నుండి వచ్చినదే.

అన్నమాచార్యుల 32వేల సంకీర్తనలకూ వెరసి ఆంధ్రవేదమని వ్యవహారం. ద్రవిడవేదం 'నాలాయిరం నాలుగువేల గ్రంథం. ద్రవిడ వేదానికి 8 రెట్లు ఆంధ్రవేదం. (ఋగ్వేదం 10 మండలాల 1072 సుక్తాల 10472 ఋక్కులు - మంత్రాలు, ఋగ్యజుస్సామాధర్వణాలు కారికలతో కలసి 20389 మంత్రాలు) అన్నమాచార్యుల సంకీర్తనలన్నింటికీ ఆధారమైన వేదమంత్రాలను వెదికి ఉదాహరించ గలిగితే ఆంధ్రవేదానికీ, వేదానికీ భాష్యం వ్రాసినట్లే. అన్నమాచార్యులు ఆదిశంకరులేనని నా విశ్వాసం.నా ఛిక్రోడయత్నం నేను చేశాను. శ్రీవిద్యా విషయాలు వివరించిన మిత్రులు శ్రీ వి.వి. సాంబశివరావుగారికీ, అర్ధరాత్రి ఫోన్ లో 'నీటిలో చిపుకక' పద్యం చెప్పిన జస్టిస్ పి. కోదండరామయ్యగారికీ, సంకీర్తనల సంస్కృతంలో సహకరించిన శిరోమణి చి.సౌ. ఎ..ఆర్. విజయశ్రీకి ఈ అవకాశం నాకు కల్పించిన డా॥ ముదిగొండ శివప్రసాద్ గారికీ కృతజ్ఞుడిని. వారి ఋణం నేను తీర్చలేనిది. అన్నమాచార్య ట్రస్టువారికి నా కృతజ్ఞతలు. అసూర్యంపశ్య అయిన నా అమృతవర్షిణిని, ఈ సంకీర్తనావ్యాఖ్యానసరస్వతిని వెలుగువెన్నెలలలోకి తెచ్చినవారు వీరే. రమేష్ ప్రింటర్స్కి ధన్యవాదాలు.

నాకు నిజంగా సంగీతం రాదు. నేను సాహితీవేత్తనూ కాదు. వేదవిద్యా జ్ఞానం కూడా నాకు లేదు. ఈ వ్యాఖ్యానాలు ఎలా వ్రాయగలిగానంటే అది కేవలం శ్రీతిరుమలేశుని దయ. 'కందువల నీతని సంకల్పమీ పనులు' అన్నట్లుగా త్రిశంకుడంటాడు 'ఓం

అహం వృక్షస్యరేరివ కీర్తిః పృష్ఠం గిరేరివ ఊర్ధ్వ పవిత్రో వాజినోవస్వమృతమస్మి దవిణగ్ం సువర్చసం సుమేధా అమృతోక్షితః ( నీ దయ వల్ల) నేను పెద్ద చెట్టువలె శాఖోపశాఖలు గా విస్తరించాను. నా కీర్తి నా వెనుక కొండంత ఉంది. పరమపదానికి అమరమైన పవిత్రమైన నిచ్చెనలు వేశాను. నా ఐశ్వర్య వైభవ తేజో బుద్ధులు (నీచే) అమృతప్రోక్షితమై నవి. పరితృప్తుగను. నాకింకేమికావాలి అన్న ఉపనిషద్వాక్యాన్ని స్మరిస్తూ 'త్వయి ప్రసన్నే మమకిం గుణేనత్వయ్యి ప్రసన్నే మమకిం గుణేన' అన్న లీలాశుకుడి మాటగా

'శైవావయం నఖలు తత్ర విచారణీయం<br>
పంచాక్షరీ జప పరానితరాంతధాపి<br>
చేతో మదీయ మతసీకుసుమావభాసం<br>
స్మేరాననం స్మరతి గోపవధూకిశోరం'

నేను శైవుడినే. ఇవటూరివాడిని. ఆరాధ్య బ్రాహ్మణుడిని. 'పంచాక్షరీ జప పరాయణు డినే. నా మనసుమాత్రం నగుమోముగల నవనీతచోరుణ్నే స్మరిస్తున్నది' అని విన్నవిస్తున్నా ను. ముద్రణలో అచ్చుతప్పులు చాలానే దొర్లాయి. తప్పొప్పుల పట్టిక చూచాకగాని నన్ను తిట్టుకోవద్దని శ్రీస్వామికి మనవి.

యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంతు యద్భవేత్<br>
తత్సర్వంక్షమ్యతాం దేవ నారాయణ నమోస్తుతే.

ఇవటూరి వేంకట సీతాపతిరావు

501,Doshi Crest Apts.3-6-170,

Hyderguda,<br>
Hyderabad-500029.

ముకుంద మూర్ధ్నా ప్రణి పత్యయాచే<br>
భవంతమే కాస్త మియంతమర్ధం<br>
అవిస్మృతి స్త్వచ్చరణార వందే<br>
భవే భవే మేస్తు భవత్ప్రసాదాత్